

# వెన్నెల్లో జాబిల్లి

సుబ్బారావుకు ఒక దురద ఉంది. అది మందులతో తగ్గే దురద కాదు. పథ్యాలతో కూడా తగ్గేది కాదు. అట్లాగని అది అంటువ్యాధి కాదుకాని ఆదురద తీరకపోతే గిలగిల తన్ను కుంటాడు. ఒక్కోరోజు నిద్రకూడా రాదు. అది అందరికీ అర్థమయ్యే దురద కాదు. ఆఖరికి అతని అర్థాంగి కూడా సరిగా అర్థం చేసుకోలేదు. అతని స్నేహితులు-సన్నిహితులు హితులుకూడా ఆదురద గురించి అంత సీరియస్సుగా ఆలోచించరు. కాని అది మంటలా కాల్చేస్తోంది అతణ్ణి.

" అర్థరాత్రి అంకమ్మ శివాల్లాగా ఏమిటా రాతలు-ఊరికే లైట్లు వేసుకుని కూర్చుంటే కరెంటుబిల్లు పెరుగుతుంది తప్ప, ఏం ఒరుగుతుంది?" నిద్రపోతూ లేచి ఓ కసరు కసిరింది సుందరి.

మంచి మూడులో రాసుకుంటున్న సుబ్బారావుకు సుందరి వ్యాఖ్యలు ఒళ్ళంతా కారం పూశాయి. నిగ్రహించుకున్నాడు. తప్పదు మరి.

'అరె మనిషికి గొడ్డుకు తేడా ఏంటి? కూసింత కళాపోసన లేకపోతే అని అనలేదా మన రావుగోపాల్రావు, తిని తొంగుంటే మనిషికి గొడ్డుకు తేడా ఏంటి? నువ్వు పడుకో అయిపోవచ్చింది' విసుక్కుంటూ చెప్పాడు.

సుందరి గురక వినిపించింది. కథ ముగింపులో ఉంది. గురక అతని ఆలోచనల్ని చెదరగొడుతున్నది. ఠంగు, ఠంగు, ఠంగు మంటూ గోడమీద గడియారం పన్నెండు గంటలు కొట్టింది. ముగింపు మెదడుకు తట్టక కాగితాలు ప్యాడ్‌లో ఇరికించి పైకి లేచాడు.

లైట్లార్పి పడుకున్నా అతనికి నిద్ర రావడం లేదు. లేచి ఓ నిద్ర మాత్ర వేసుకుని మంచినీళ్ళు తాగి పడుకున్నాడు.

ఎవరో కొట్టినట్లనిపించి నిద్ర లేచాడు సుబ్బారావు.

ఎదురుగా సుందరి దిండు తీసుకుని వాయిస్తున్నది.

" ఏంటా మొద్దునిద్ర-ఎనిమిది దాటింది. ఇలాగైతే ఆఫీసుకు ఎలా వెళతారు? అందుకే రాత్రి పదికే పడుకోమనేది. మనకన్నీ ఉల్టాబుద్ధులు. అందరూ నిద్రపోతుంటే మనం మేలుకొంటాం-అందరూ మేలుకొంటే మనకు నిద్ర వస్తుంది. అందుకే ఇంటికి దరిద్రం

పట్టింది. తెల్లకాగితాలను నల్ల చేస్తే ఏమొస్తుంది - బూడిద" పొద్దున్నే సుప్రభాతం మొదలెట్టిందిని సుందరి.

సుబ్బారావు హడావిడిగా లేచి పెరట్లోకి పరుగెత్తాడు. స్నానం చేస్తున్నా కథ ముగింపు గురించి ఆలోచిస్తున్నాడు.

" ఏంటో నత్త స్నానాలు - ఆఫీసుకు టైమయిపోతున్నది - జల్దీ, జల్దీ " సుందరి రంకెలు పెడుతున్నది.

సుబ్బారావు ఆఫీసుకు వచ్చేసరికి అతని కోసం పోస్టు ఎదురు చూస్తోంది.

ఓ చిన్న పత్రికలో అతని కథ పడింది. ఆ పత్రిక జిల్లా దాటి బయటకు వెళ్లదు. ఆ మాట కొస్తే జిల్లాలో కూడా అది ఎంత మందిని చేరుకుంటుందో ఎవరికీ తెలియదు. ఓ పాతిక పేజీల' చిన్న పుస్తకం లాగుంటుంది.

కానీ దాంట్లో తన కథ చూసి మురిసిపోయాడు. సెక్షనులో అందరికీ కాఫీలు తెప్పించాడు. ఓ వంద ఖర్చయిపోయింది. వాళ్ళ స్టాఫ్‌లో చాలా మందికి ఆ పత్రిక ఉందని తెలియదు. ఏ పుస్తకాల షాపులోనూ కనపడదు. సుబ్బారావు చందా కట్టాడు కాబట్టి అతనికి మటుకు వస్తూ ఉంటుంది. అట్లాగని చెప్పి అది అతని మొదటి కథ కాదు.

కానీ కాకి పిల్ల కాకికి ముద్దులాగా - ఏదో ఒక పత్రికలో తన కథ అచ్చుకావడం అదృష్టంగా మురిసిపోతూ ఉంటాడు.

ఇలా యిప్పటికే ఓ వంద కథలు పైనే అచ్చయ్యాయి. ఆదివారం అనుబంధంలో, దినపత్రికలలో, లోకల్ మేగజైన్స్‌లో, కాలేజీ మేగజైన్‌లలో, ఊరు పేరు లేని పత్రికలలో చాలా వచ్చాయి. ఎటొచ్చీ పేరున్న పత్రికలలో ఓ పది కూడా వెలుగు చూడలేదు.

అందరూ అతని కథల్ని వేసుకున్నారే కాని ఒక్కరూ అతనికి పది రూపాయలు పంపిన పాపాన కూడా పోలేదు. ఎటొచ్చీ తనే కాగితాలకని, పోస్టేజికని, కొరియరు ఖర్చులకని చందాలకని వేలకు వేలు తగలేసుకున్నాడు.

సుందరి భాషలో అతను దుబారామనిషి-ఇంటినిండా పత్రికలు కొని చెత్తపోగు చేస్తాడు. అవెందుకూ పనికిరావు - అగ్గి పుల్లతో వెలిగిద్దామన్నా ఓ పట్టాన వెలిగి చావవు, నీళ్ళు పీల్చి.

ఒక రోజు ఏం జరిగిందంటే-

" సుబ్బారావు ! నువ్వింత సాహిత్య సేవ చేస్తున్నా నీకు రావాల్సినంత పేరు రాలేదు. డబ్బు రాలేదు. అదే అమెరికాలో అయితే నువ్వీపాటికి కోటీశ్వరుడివి అయిపోయే వాడివి"-

అతని సహోద్యోగి అప్పారావు లంచ్ అవరులో అతనితో పాటు హోటలుకు పోతూ వాపోయాడు

అమాటకే సుబ్బారావు పొంగిపోయి రెండు ఫుల్‌మీల్సు ఆర్డరిచ్చేశాడు. తను భోంచేసొచ్చినా – అప్పారావుకు కంపెనీ ఇద్దామని. వంద గోవిందా అయితేనేం ఇన్నాళ్లకు ఓ మానవుడు తన్ను గుర్తించాడు.

" అదే నాకర్థం కాలేదు. నేను గాడిదలా రాస్తున్నాను– ఒక్కడంటే ఒక్కరు పట్టించుకోడు నా గురించి" బాధగా చెప్పాడు.

" శతాధిక రచనలు చేశావు – అయినా ఇంత సింపులుగా మా అందరితో కల్సి తిరుగుతున్నావు– అదే రాజుల కాలంలో అయితేనా నీకు అక్షర లక్షలు ఇచ్చేవాళ్ళు – బ్యాడ్‌లక్! కొంచెం ముందు పుట్టాల్సింది..." ఓదార్చాడు అప్పారావు.

" నేను అన్నింట్లో లేటే ! కాస్త ఆలస్యంగా పుట్టాను" విచారించాడు.

" ఫర్వాలేదు. కాలానికి ఎదురీదకూడదు కాబట్టి, ఇప్పుడు రాజులు లేరు కాబట్టి పాఠకులే మహారాజ పోషకులు. వారిని ఆకట్టుకోవాలి" అప్పారావు చెప్పాడు.

అతను అప్పుడప్పుడు పత్రికల్ని – నవలల్ని దిండుగా పెట్టుకుని పడుకుంటాడు. ఆ వాసనలు అతనికి కొంచెం ఉన్నాయి.

" నూరు పైన రాసినా ఒక్క వెధవా చదవకపోతే నేనేం చెయ్యాలి?" సాంబారు లాగిస్తూ అడిగాడు సుబ్బారావు సదరు అప్పారావును.

"సుబ్రావు ! నువ్వో చిన్న పొరపాటు చేశావు. తెగ రాసుకుంటూ పోతున్నావు కానీ, అవి పాఠకుల మధ్యలోకి దూసుకు వెళ్ళాయా లేదా అని గమనించడం లేదు. ఉదాహరణకి నువ్వు లోకలు పత్రికల్లో రాస్తే పొరుగు జిల్లాల వాళ్లకి అందవు కదా!" అప్పారావు పెరుగు లాగిస్తూ చెప్పాడు.

" నిజమే, పెద్ద పత్రికలు మన కథల్ని వెయ్యడం లేదు కదా?"

" అది వాళ్ల దురదృష్టం ! అంతమాత్రాన నువ్వు దిగులు పడాల్సిన పని లేదు".

" ఏం చెయ్యాలంటావు?"

" ఏం లేదు – నీ కథలన్నీ ఓ పుస్తక రూపంలో వస్తేనే నీ పాఠకులకు సౌకర్యంగా ఉంటుంది. అన్ని పత్రికలు పేపర్లు రిఫరు చేయకుండా ఏక బిగిన చదువుకోవచ్చు".

" కానీ, కథలని పబ్లిష్ చేసే ప్రచురణ కర్త ఇప్పుడు దుర్భిణీ పెట్టి చూసినా ఆంధ్రదేశంలో కన్పించడం లేదు".

" ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా అని ఏనాడో ఓ కవి అనేశాడు గదా!" అప్పారావు గుర్తు చేశాడు.

" అంటే ... ఎదురు చూడకుండా – నిద్రపోవాలా? వద్దా?"

" అఖ్కరలా ! ఆ పని నువ్వే చేసెయ్యి నీ కథల్ని నువ్వే ఓ పుస్తక రూపంలోకి తీసుకురా!" అప్పారావు సలహా యిచ్చాడు.

" ఛీ ! ఛీ ! అదేం బాగుంటుంది. ఆ పని ఇంకొకళ్లు చేస్తే బాగుంటుంది" సిగ్గుపడుతూ చెప్పాడు సుబ్బారావు.

" బాబూ ! సుబ్రావు – ఎవరి వీపు దురద వేస్తే వాళ్లే గోక్కుంటారు".

" సామెత అంత బాగున్నట్టు లేదు" సుబ్బారావు నసిగాడు.

" సరే ! నీ పిల్లలకు పెళ్లిళ్లు పేరంటాలు నువ్వు చేస్తావా? ఊళ్లో వాళ్లు చేస్తారా? కని బిడ్డల్ని పారెయ్యవు కదా! వారి ఆలనా పాలనా చూసుకుంటావా లేదా?" లా పాయింటు లేవదీశాడు కిళ్లీ నములుతూ అప్పారావు.

" కాని... అది వేరు. ఇది వేరు కదా అని?"

" వాడెవడో మన కథలు వెయ్యడమేంటి? మనకు చాత కాకపోతే కదా? మనమే వేసుకుంటాం – అమ్ముకుంటాం" అప్పారావు చెప్పాడు భుజం తడుతూ.

" కవిరాజులను పోషించాల్సిన బాధ్యత ప్రజలది కదా?"

" ఓర్నీ! మనది ప్రజాస్వామ్యం! ప్రజలంటే ఎవరూ? కవులే! అందుకే ఎవరి కవిత్వాలను వాళ్ళు ప్రచురించుకుంటున్నారు. ఆంధ్రమాతకు ఇది కొత్తకాదు. నువ్వంటే సిగ్గు పడుతున్నావు కాని నీకంటే పెద్దకవులు, రచయితలు – తమ రచనల్ని తామే అచ్చేసుకుని అచ్చోసిన ఆంబోతుల్లా అమ్ముకుంటున్నారు" – అప్పారావు సుబ్బారావుకు ఓ అరగంట క్లాసు తీసుకున్నాడు.

ఆ రకంగా సుబ్బారావు జీవితం ఇంకో మలుపుకు నాంది పలికింది. కొన్ని విషయాలలో అతను సుందరి సలహా తీసుకోడు. ఎందుకంటే ఆమె దగ్గర నుండి ఘాటైన సమాధానం వస్తుందతనికి. అతను అడిగే చాలా ప్రశ్నలకు "మనకేంటి అవసరం?" అంటూ అతడి ఎన్నో కోర్కెలను తోసిపుచ్చింది.

అందుకే అతను కొన్ని విషయాలలో ఆమె సలహా తీసుకోడు. తరువాత తెల్సుకొని ఆమె తెగ చివాట్లు వేస్తుంది.

అవన్నీ దున్నపోతు మీద జడివానలా దులపరించుకుని వెళ్లిపోతాడు సుబ్బారావు.

అప్పారావు సలహా మీద రాత్రింబగళ్ళు తెగ ఆలోచించాడు. చించగా చించగా అతను చెప్పిందాంట్లో పాయింటు ఉందన్పించింది. పెద్ద రచయితలు, కవులు కూడా స్వంతంగానే తమ పుస్తకాలను పబ్లిష్ చేసుకుంటున్నారు. కొద్దో గొప్పో లాభం పొందంది యిన్ని వందల మంది రచయితలు ఇలా ఎందుకు రాస్తారు? అని అనిపించింది.


దేముడా! ఇంత తెలివి తక్కువ కొడుకుని.... ఎందుకిచ్చావు!?
హుండీలో చెల్లని నాణేలు వేస్తావుగా! ఎప్పుడూ!
అమ్మా! నాన్న చెప్పినట్లు ఎబార్షన్ చేయించుకో! నాన్న సంపాదన నా ఒక్కడికే సరిపోతుంది!!
మా తాత బ్రిటిష్ వాళ్ళతో యుద్ధం.... మా నాన్న..పాకిస్థాన్ వాళ్ళతో యుద్ధం చేశారు తెలుసా!?
మా వంశం అంతా గొడవలు పెట్టుకుని యుద్ధం..యుద్ధం చేస్తారన్నమాట!!
డాడీ! ఒక వంద అప్పియ్యి! ఉద్యోగంలో చేరగానే ఇస్తా!!
బ్యాంకు మేనేజర్
AVM

ఎవడూ నడుం బిగించకపోతే ఆ తల్లి సరస్వతీ దేవిని అలంకరించేదెవరు? తమ పుస్తకాలతో అలంకరించకపోతే ఆమె చేయి బోసిపోదా?

అప్పారావన్నట్లు చాలా మంది తమ పిల్లలు 'పెద్ద మనిషి' అయితేనే వేలకు వేలు తగలేసి పెద్ద పెద్ద ఫంక్షన్లు చేస్తూ ఉంటారు. అంతకంటే తను ఘనకార్యం చేయడం లేదు.

గదా! చాలా మంది పెళ్లిళ్లకు, పేరంటాళ్లకు, ఫంక్షన్లకు లక్షలు తగలేస్తారు. దాని వలన సమాజసేవ కాని - కళాపోషణ కాని జరుగదు కదా! అదే తను కొన్ని వేలు పెట్టి పుస్తకం ముద్రిస్తే కూసింత సాహిత్య సేవ చేసినట్టు ఉంటుంది కదా. తన పేరు సాహిత్య చరిత్రలో శాశ్వతంగా ఉండి పోతుంది కదా! అని పరిపరి విధాలా ఆలోచించసాగాడు సుబ్బారావు జుత్తు పీక్కుంటూ.

ఒకసారి ఇంటికి చెదపట్టడం మొదలయితే సర్వనాశనం చేసే దాకా చెద వదలదు! ఒకసారి ఎయిడ్సు అంటుకుంటే పోతుందా? ఒకసారి పిచ్చి పడితే పూర్తిగా వదులుతుందా? సాహిత్య తిక్క పట్టినా అది ఒక్క పట్టాన వదల్దుగా మరి. సుబ్బారావు తన ఆలోచనను కార్యరూపంలో పెట్టాడు. ఎట్లాగయినా ధీరోదాత్తుడు కాబట్టి తన దగ్గర సొమ్ము లేకపోయినా రెండు రూపాయల వడ్డీకి అప్పు తెచ్చుకొని తన కథలను ఓ సంకలనంగా అచ్చొత్తించాడు ఓ సంవత్సరమంతా కష్టపడి, వాళ్ళ చుట్టూ వీళ్ళచుట్టూ తిరిగి.

తన కథా సంకలనం కలకలం లేపుతుంది అని నమ్మాడు సుబ్బారావు. సమాజం బూజు దులుపుతుందని సంబర పడ్డాడు.

అందుకే క్వాలిటీ విషయంలో రాజీపడకుండా మంచి అట్ట మంచి కాగితం, మంచి బైండింగ్, మంచి ల్యామినేషన్ అన్నీ చేయించి ముస్తాబు చేయించాడు. ముఖ చిత్రానికే దాదాపు పదివేలు ఖర్చు చేశాడు, ఆర్టిస్టు ఫీజు అయితేనేమి, ప్రింటింగు కాస్టు అయితేనేమి, అట్ట క్వాలిటీ అయితేనేమి... 'వెన్నెల్లో జాబిలి' అని పేరు పెట్టాడు. సుందరినుండి వ్యతిరేకత రాకుండా ఈ పుస్తకాన్ని స్నేహితులు భరిస్తున్నారని బొంకాడు. సుందరి అంత తెలివయింది కాదు కాబట్టి నమ్మేసింది. తను అనవసరంగా తన మొగుణ్ణి చులకనగా చూసినందుకు కించిత్తు విచారపడింది కూడా. ఆ తర్వాత అప్పారావు సలహానుసరించి పుస్తకావిష్కరణ భారీ ఎత్తున చేశాడు.

ఆంధ్ర నలుమూలల నుండి ప్రముఖ రచయితలను, ఉపన్యాస కేసరులను, విమర్శకాగ్రేసరులను పిల్చాడు రాను పోను ఖర్చులు భరించి - లాడ్జింగు, బోర్డింగు పెట్టి.

ఆ రోజు ఉపన్యాసాలు ఊదరగొట్టేశారు. సుబ్బారావును అందరూ ఇంత వాడివి,

అంత వాడివి అని ఆకాశానికి ఎత్తేశారు. సుందరి, సుబ్బారావులను పెద్ద గులాబి మాలలో బంధించారు. జాయింటుగా దుశ్శాలువా కప్పేశారు. ప్రతి మొగ వెధవ కృషి వెనకాల ఓ ఆడదాని ప్రచ్ఛన్న హస్తం ఉంటుందని సుందరిని తెగ పొగిడేశారు.

పత్రికా విలేకరులను బాగా మేపాడు కాబట్టి పేపర్లలో కవరేజి చాలా బాగా వచ్చింది. సిటీ కేబులు వాళ్లు వచ్చి అతని ప్రోగ్రాంను బాగా కవరు చేసి ఓ వారం రోజులు సీరియల్‌గా సిటీ కేబుల్‌లో ప్రసారం చేశారు, ఊరికే తింటే అరగదని వారి పాలసీ మరి.

ఆ నిషా దిగడానికి సుబ్బారావుకు ఓ నెల పైగా పట్టింది.

ఆవిష్కరణ రోజు డిస్కౌంటుకు పుస్తకాలు అమ్మచూపినా ఒక్క కాపీ కూడా అమ్ముడు పోలేదు. కాగా ఉచిత ప్రతులు మటుకు ఓ వందదాకా వదిలాయి అతనికి.

అక్కడ్నుంచి అతను విజృంభించి పుస్తక సమీక్షల కోసం రెండు రెండు ప్రతుల చొప్పున కనిపించిన అన్ని పత్రికలకు పంపసాగాడు. పోస్టల్ ఖర్చు చుక్కలనంటుతుంటే, కొరియరును ఆశ్రయించాడు. కాని దానికి కూడా ఒక్కసారికి పాతిక దాకా వదులుతున్నది. మరి వంద కథల పుస్తకం - దాదాపు ఐదు వందల పేజీల ఉద్గ్రంథం, పైగా మంచి పేపరు వాడటం వలన తూకం బాగా వచ్చింది. రోజులు గడుస్తున్నాయి.

నెలకు రెండు వేలు వడ్డీ కట్టాల్సి వస్తున్నది. పుస్తకావిష్కరణ - ప్రచురణ ఖర్చు లక్షకు పైగా అయింది. కొంత పాతకాలంలో దాచుకున్న మదుపులుంటే బయటకు తీశాడు- అవి చాలక లక్ష వడ్డీకి తెచ్చాడు.

స్నేహితులు అడిగితే పుస్తకాన్ని అమ్ముదామనుకున్నాడు. కొలీగుల దగ్గర ఆ ప్రసక్తి తెచ్చాడు. కాని ఎవరూ కొనడానికి ముందుకు రాలేదు. ఉచితంగా ఇస్తే స్వీకరిస్తామనే వాళ్ళు కొందరయితే, ఫ్రీగా ఇస్తే చదివి ఇస్తామనే వాళ్లు కొందరు. కొందరయితే 'ఉచితంగా ఇస్తామన్నా మాకొద్దు బాబోయ్, మా యింట్లో చోటు లేదు' అని మొహం మీద చెప్పేశారు. కొందరయితే 'నీ పుస్తకం సైజు చూస్తే చాలా భయమేస్తున్నది. ఈ కాలంలో ఇంత లావు పుస్తకాలు ఎవరు చదువుతారు- బుద్ధి లేకపోతే సరి - ఓ వంద పేజీల లోపు పుస్తకం వేస్తే బాగుండేది' అని ఉచిత సలహా లిచ్చారు.

సుబ్బారావు అంత తొందరగా నిరుత్సాహ పడే రకం కాదు కాబట్టి అవేమీ పట్టించుకోకుండా కొన్ని పుస్తకాల షాపులలో తన పుస్తకాలు అమ్మమని పెట్టాడు. కొన్ని సంస్థలకు అమ్మి పెట్టమని పంపించేశాడు పార్శిళ్లద్వారా.

విమర్శలు రావడం మొదలెట్టాయి. గ్రంథస్వీకారంలో అతని పుస్తకం కనిపించసాగింది చాలా వాటిల్లో.

గ్రంథస్వీకారంలో అతని పేరు కనపడటం ఆలస్యం కొందరు ఉచితంగా కాపీలు

పంపమని కార్డులు రాశారు. కొన్ని సంస్థలైతే మాకు ఇన్ని కాపీలు ఫ్రీగా పంపకపోతే చట్టరీత్యా మీ మైన చర్య తీసుకుంటామంటూ బెదిరింపు లేఖలు కూడా రాశాయి.

వారందరికి కాపీలు పంపుతుంటే సుబ్బారావు తాడు తెగుతున్నది. పర్సు సన్నగిల్లుతున్నది కొరియరు, పోస్టేజి ఖర్చులతో.

ఇంక విమర్శకులైతే – రకరకాలుగా వ్యాఖ్యానించారు. మచ్చుకు కొన్ని –

'ఈ కాలంలో ఇంత లావు పుస్తకం ప్రచురించడం సాహసం!'

'క్వాలిటీ ఎలా ఉన్నా క్వాంటిటీలో ముందుంది.' మందంగా అందంగా ఉంది.

పుస్తకం మొత్తంమీద అట్ట పాఠకుల్ని విపరీతంగా ఆకట్టుకుంటుంది.

ఈ పుస్తకం చదివి ఔత్సాహిక రచయితలు ఎలా రాయకూడదో నేర్చుకోవచ్చు.

ఈ రచయిత భవిష్యత్తులో మంచి కథలు రాయాలని ఆశిద్దాం!

కలం పట్టుకున్న ప్రతి కుర్రకుంకా కవి కాదు. కథ రాసిన ప్రతి వెధవా రచయిత కాలేడు అని ఈ రచయిత తెల్సుకోవాలి. ప్రజలు తిండికి లేక ఛస్తూ ఉంటే పుస్తకం ఖరీదు రెండొందలు పెడితే ఎవరు కొంటారు ఈకాలంలో? ఆశకు అంతు ఉండాలి. పుస్తకం ధర ధరణి దాటి చుక్కలనంటుకుంది.

రచయిత పుస్తకం ప్రచురించడంలో చూపిన నేర్పు కూర్పులో చూపలేదు.

కుప్పలు తెప్పలుగా పుస్తకాలు పాఠకుల ముందుకు వచ్చి పడుతూంటే ఎన్నని చదువ గలరు పాఠకులు?

పాఠకుడి కాలాన్ని పాడు చేసిన ఈ రచయిత క్షంతవ్యుడు కాదు. ఇటువంటి వారిని ఏ సెక్షను కింద శిక్షించాలో న్యాయమూర్తులు తేల్చి చెప్పాలి. పీనల్ కోడ్‌ను వీలైనంత తొందరగా మార్చాలి.


ఈ 'వెన్నెల్లో జాబిల్లి'లో ఎక్కడా వెన్నెల కనపడలేదు. జాబిల్లి అసలే లేదు. అల్లిబిల్లి ఆలోచనలు తప్పించి, సిల్లీగా ఉంది.


కథకులకు శిక్షణ – బడి ఎంత అవసరమో ఈ పుస్తకం నొక్కి వక్కాణిస్తున్నది.

సాహిత్య వాసనలుండగానే సరిపోదు. సాధన కావాలి రచనకు. ఇన్ని కథలు రాసిన రచయితకు ఉద్యోగం చేయడానికి టైము ఎలా దొరుకుతుందో ఎంత ఆలోచించినా అర్థం కావడం లేదు.

నూరు పైగా కథలు రాసినా ఈ రచయిత ఎందుకు పాపులర్ కాలేకపోయాడో తెల్సుకోవాలంటే ఈ పుస్తకం చదివి తీరాలి.

ప్రతివాడూ నాలుగు కథలు రాసి తనకు సన్మానాలు, బిరుదులు ఎందుకు జరగలేదోనని ఎదురు చూసే ముందు తనలో ఎంత సత్తా ఉందో ఆత్మ విమర్శ చేసుకోవాలి.


రైతు వచ్చి
మనమీద మందు
కొట్టే స్తోమత లేదు
గానీ.. నువ్వు
ధైర్యంగా భోంచెయ్!
AVM


ఈ ఉగాది పచ్చడి తినండీ..వచ్చేజన్మలో
మానవులుగా పుడతాం.. అంటే
వద్దంటారేం!?
ఏవిఎమ్.


ఈ ఉగాది పచ్చడి నాకు వద్దమ్మా!
కావాల్స్తే.. వెన్న, గోపికల ఇళ్ళల్లో
మాత్రమే అంటా..
సరేనా!!
ఏవిఎమ్.

డబ్బుంది కదాని ఇలా నీళ్లలా ఖర్చు చేయడం జాతీయ విపత్తు.

పాఠాలు ఎలా చెప్పాలో నేర్పడానికి కాలేజీలు న్నట్లు కలం ఎలా పట్టుకోవాలో నేర్పడానికి కళాశాలలుంటే బాగుంటుంది.

ముందు మాట రాసే వాళ్ళు ముందుగా మందు పుచ్చుకోకుండా ఉంటే పసందుగా రాయవచ్చు.

కళలకు ప్రాంతీయ బేధాలు - కుల మత వర్గీకరణ బాగుండదు.

శిల్పంపైన-శైలిపైన కొంచెం పట్టుంటే కాస్త బాగుండేది... చదువ ముచ్చటగా ఉండేవి.

వెన్నెల్లో జాబిల్లిలో మండే సూర్యుడిని చూపించాడు రచయిత !

అమవాస్య చంద్రుడిని దర్శించవచ్చు ఈ కథల్లో

ఈ విమర్శలను అప్పారావుకు చూపించి ఓ రోజు భోరుమన్నాడు.

" సుబ్బారావ్ - దిగులుపడకు. కవికి చర్మం మందంగా ఉండాలి. ఇటువంటి విమర్శలు పట్టించుకోకూడదు. ఏ సమాజంలోనూ సమకాలీన కవులను ఎవరూ మెచ్చుకోరు. కవి విలువ వాళ్ళు పోయింతర్వాతే తెలుస్తుంది. కాబట్టి కవిరాజు చర్మం మందం కావడానికి తగిన చర్యలు తీసుకో" అప్పారావు హితబోధ చేశాడు.

" అప్పీ ! నన్ను కవి కవి అంటూ పిలుస్తావు!" నేను రచయితను, కవిని కాదు, కపిని కాదు" అనుమాన పడ్డాడు సుబ్బారావు.

" తిక్కోడా ! రాతలు రాసే వాళ్ళంతా కవులే ! కవి అంటే అర్థం ఏంటి? కన్నవి, విన్నవి కళాత్మకంగా రాసేవాడు కవి. నువ్వు పెట్టుకున్న భేదాలు రచయితని, కథకుడని, నవలా కారుడని, వచన కవి, దళితకవి, స్త్రీవాద కవి అని. కానీ సామాన్య జనులకు రాతగాళ్ళంతా కవి కిందే మోత మోగుతారు. కాబట్టి విచారించకు. విమర్శకులున్నది ఎందుకంటావు? తాము చేయలేని పని ఎదుటివాడు చేస్తున్నాడని ఏడవడానికి అస్సలు పట్టించుకోకు. ఆంధ్రవిమర్శకుల్లో చాలా మంది లోపలి మేటరు కాదు కదా ముందు మాటలు కూడా పూర్తిగా చదువకుండా విమర్శ గుప్పించగల సమర్థులుంటారు. ఆ మాటకొస్తే ముక్కాలు వంతు విమర్శ దేన్ని విమర్శించినా, కామన్‌గా రాస్తారు" అంటూ క్లాసు పీకాడు అప్పారావు. అప్పారావు అప్పుడప్పుడు కాఫీ తాగేటప్పుడు, పత్రికల్ని కొన్నిటిని వాసన చూస్తూ ఉంటాడు కుక్కలాగా.

" నేనింకా కలం పట్టకూడదనుకున్నా - నువ్వు నాకు ధైర్యం చెబుతున్నావు కాబట్టి ఈ విమర్శకుల నోళ్లు మూయించేదాకా నిద్రపోను" సుబ్బారావు భీష్మశపథం చేశాడు.

కాలచక్రం భారంగా తిరుగుతోంది.

సుబ్బారావు ఆశించినట్లు ఎవరూ అతని పుస్తకం చదివి ఇంతవరకు అభిప్రాయం

చెప్పలేదు. అందుకే అప్పారావును అడిగాడు చాలా కాలం చూసి.

" అప్పీ నాపుస్తకం మీద నీ అభిప్రాయం? "

" అదేమో కానీ - నాకు కొత్తదిండుకొనే బాధ తప్పిందిరా?"

" దిండుకు నా పుస్తకానికి సంబంధం ఏంటి?"

" మా ఆవిడకు దిండు చినిగిపోతే కొత్తది కొనమని ఒకటే పోరు పెడుతున్నది. ఆ టైంలో నువ్వు నాకు ఫ్రీగా ఓ కాపీ యిచ్చావు. వెంటనే నేను నా దిండును నా శ్రీమతికి త్యాగం చేశాను" అప్పారావు చెప్పాడు.

" అరె ! నువ్వు దిండు కూడా పెట్టుకోవా?" ఆశ్చర్యంగా అడిగాడు.

" ఏదో నీ దయవలన నీ పుస్తకాన్ని భద్రంగా దాచుకుని దిండులా వాడుతున్నాను. కమ్మని నిద్రొస్తున్నది కాబట్టి చాలా గొప్ప పుస్తకమని నా అభిప్రాయం" నిర్మొహమాటంగా చెప్పాడు అప్పారావు.

" థ్యాంక్యూ ! మన ఆఫీసులో కూడ ఇంత రసజ్ఞులున్నారని నేను గ్రహించలేక పోయాను" పొంగి పోయాడు సుబ్బారావు.

నానాటికీ బతుకు భారమైపోతున్నది.

ఇంటినిండా కొండల్లా పేరుకు పోయిన పుస్తకాల గుట్టలు.

నిత్యం వాటికి దుమ్ము దులపలేక సుందరి హైరానా పడుతున్నది. ఇంటికొచ్చిన వాళ్ళంతా కామెంట్ చేయడం ఒకటి!

" మీ యింట్లో ఎక్కడ కూర్చోవాలండి?"

" అబ్బో ! పుస్తకప్రియులు?"

" ఎంత సంపాదించావేంటి పుస్తకాలపైన?"

" అరె ! అన్ని పుస్తకాలు ఇంట్లో దాచుకున్నారు, ఆరోగ్యానికి మంచిది కాదు. చిమటలు, పురుగులు పట్టి మీ ఆరోగ్యం దెబ్బతింటుంది."

" రేపు పాత పేపర్లు కొనే అబ్బాయిని పంపమంటారా?"

సుబ్బారావుకు చూస్తూ చూస్తూ రెండు వందల రూపాయల పుస్తకాన్ని ఉచితంగా ఇవ్వబుద్ధి కావడం లేదు.

అప్పటికీ గ్రంథాలయాల చుట్టూ తిరిగాడు కొన్ని కాపీలు కొనమని. 'ప్రస్తుతానికి ఫండ్సు లేవు. వచ్చినప్పుడు ఆలోచిస్తాం, రెండు కాపీలు ఇచ్చి లెటరు పెట్టండి' అనే సమాధానం వినిపిస్తోంది.

తీరా ఫండ్సు వచ్చాయని తెలిసి పరుగెత్తితే ఫండ్సు అయిపోయాయని కొందరు చెబితే మీ దానికి సైటేషన్ లేదని కొందరన్నారు.

పేపరులో, ఫలానా సంస్థ కొన్ని పుస్తకాలు కొంటుంది. వెంటనే రచయితలు లేదా పబ్లిషర్లు దరఖాస్తు పెట్టుకోనండి అనే ప్రకటన రావడంతో కాళ్ళరిగిలే తిరిగి దరఖాస్తులు పెట్టాడు - నాలుగు నాలుగు కాపీలు పెట్టి. కొన్ని నెలలు వేచింతర్వాత ఇంకెవరివో కొన్నారని తెలిసింది. సంగతేమిటని విచారిస్తే బడ్జెట్‌ను కొందరు ప్రముఖ పబ్లిషర్లంతా కల్సి పంచుకున్నారట - కమిటీ వాళ్లని మేనేజ్ చేసి.

పోనీ ప్రముఖ సంస్థలు కానీ, పుస్తకాల షాపులు కానీ తన పుస్తకాలు అమ్మి వేశాయా అని వాకబు చేస్తే ఒకటి కూడా అమ్ముడు పోలేదని జవాబు వస్తోంది.

ఎవరిని కొనమని అడిగినా 'నిక్షేపంలాంటి ఉద్యోగముంది కదా– ఈ తప్పుడు పనులు నీకెందుకయ్యా' అంటూ సలహాలిచ్చేవాళ్లే ! ఆ రకంగా సుబ్బారావు ఒక్క కాపీ కూడా అమ్ముకోలేక బాధపడసాగాడు. దానికి తోడు ఫలానా అవార్డు ఇస్తాం నాలుగు కాపీలు పంపండి అని ప్రకటన కనిపిస్తే కష్టపడి ప్యాక్ చేసి కొరియర్‌లో పంపించే సరికి తల ప్రాణం తోకకొస్తోంది. తీరా ఆ అవార్డు వందిమాగధులకు వెళ్లి పోతోంది. కనీసం ఒక్క ముక్క జవాబు కూడా రాసిన పాపాన పోరు.

రెండేళ్ళు గడిచే సరికి లెక్కలు చూసుకుంటే నలభై ఎనిమిది వేలు వడ్డీ కింద కట్టిందే కనిపిస్తోంది కాని - పిసరంత చెల్లింపు కనపడ్డం లేదు. లక్ష బాకీ లక్షణంగా అలాగే ఉండి పోయింది - మోక్షం లేక.

" కిరసనాయిలు పోసి పుస్తకాలన్నిటినీ తగుల బెడతా" నని సుందరి బెదిరింపు ఇంకోవైపు. 'మా నాన్నకి పుస్తకాల పిచ్చి' అని పిల్లల గుసగుసలు వినిపిస్తూ ఉంటాయి.


ఆఫీసులో కొలీగ్సు అతణ్ణి అమాయక చక్రవర్తిలా చూస్తున్నారు. పూర్తిగా లౌక్యం తెలియని అయోగ్యుడని తమలో తాము చాటుగా నవ్వుకుంటున్నారు.

పెళ్ళికెదిగిన ఆడపిల్ల గుండెలమీద కుంపటిలా తయారైనట్లు ఇంట్లో గుట్టలు గుట్టలుగా పడివున్న 'వెన్నెల్లో జాబిల్లి' అతనింట్లో చీకట్ల అశాంతిని కురిపిస్తున్నది.

ఇంకా అమ్ముడు పోలేదన్న ఒత్తిడిలో మునుపటిలా ఫ్రీగా రాయలేకపోతున్నాడు. రాసి ఏమీ ప్రయోజనం అన్న మెట్టవేదాంతం అతనిలో మొదలయింది. ఆంధ్ర పాఠకులను బాగు చేయడం తనవల్ల కాదని చేతులెత్తేశాడు.

కొందరికి ఒక కథతోనే పేరొచ్చి ఆ కథ అనేక సంకలనాలలో చోటు చేసుకుంటుంది. కాని సుబ్బారావు రాసిన ఏ కథ కూడ అటువంటి దరిదాపులకు పోనేపోదు. దాంట్లోని రాజకీయాలు అతనికి అర్థం కావు.

స్థానిక రచయితల సంఘాలవాళ్ళు పొరుగూళ్ళనించి రచయితలను తెప్పించి తెగ సన్మానాలు చేస్తున్నారు కానీ, ఇంతటి ఘన చరిత్ర కలిగిన సుబ్బారావు మటుకు ఆ


వీళ్ళు 'లోన్' తీసుకోమని! మీరెందుకు తొందర పెడుతున్నారు?!
తరువాత... నాకు తొంభై వేలు అప్పిస్తున్నాడు!
లోన్ సెక్షన్
నూటికి పాతిక రూపాయలు వడ్డీ - సరేనా!!
వడ్డీ ఎంతైనా ఫర్వాలేదు! తిరిగిచ్చేది.. వచ్చే జన్మలో!! సరేనా!!
ఇదివరకు ఈ ఏనుగే నీ అన్నను తొక్కి చంపింది! నువ్వూ అలాగే తొక్కి చంపేయ్!

పనికి పనికిరాడనుకున్నారు.

చాపకింద నీరులాగా సుబ్బారావు తన పుస్తకం మీద ఎంత తగలేసింది ఆఫీసు వాళ్ళందరికి తెల్సి పోయింది.

" ఆ డబ్బు మాకు దానం చేసినా మీ పేరు చెప్పుకుని ఇల్లు కట్టుకునే వాళ్ళం" అని అటెండర్లు బాధపడ్డారు.

" దాంట్లో కొంత మాకిచ్చినా నీపేరు చెప్పుకుని ఫుల్ బాటిల్ లాగించేవాళ్ళం" అంటూ కొందరు మిత్రులు చింతించారు.

" నీకు డబ్బు లెక్కువయ్యాయని మాకు చెప్పినా మేం తీసుకునే వాళ్ళం కదా" అని పగలు పోయారు కొందరు.

" ఏ అనాథాశ్రమానికో, వృద్ధాశ్రమానికో దానం చేసినా నీ పేరు కలకాలం ఉండి పోయేది" అని కొందరు పెద్దలు విచారించారు.

" పేద పిల్లలకు పెళ్ళిళ్లు చేసినా నీ పేరు చెప్పుకుని బతికేవాళ్ళు."

" ఆఖరికి పేద విద్యార్థులను చదివించినా వాళ్ళకు పట్టా వచ్చి పొట్ట చేత బుచ్చుకుని బతికేవాళ్ళు" ఇంకొంత మంది జాలి పడ్డారు.

" సప్తవ్యసనాలలో పుస్తక ప్రచురణను కూడా చేరిస్తే బాగుండేది"

" పాపం ! పేకాట, జూదం, గుర్రప్పందాలు లేవు కానీ పుస్తకాల పిచ్చి – ఏదైతేనేం కొంప కొల్లేరు చేయడానికి".

" డబ్బులు ఏ ధర్మకార్యాలకో, ఏ దేవాలయాలకో వినియోగిస్తే కాస్త పుణ్యం దక్కేద"ని అక్షరం ముక్క ఒంటబట్టని ప్రబుద్ధులు కూడా కామెంట్ చేస్తూ ఉంటారు.

పుస్తకం ప్రచురించిన కొత్తలో ఏ సాహిత్య అకాడమీలాంటి సంస్థో తనకు బిరుదులు గట్రా ఇచ్చి గుర్తిస్తుందని ఆశ పడ్డాడు. తన పుస్తకం వెంటనే ప్రపంచ భాషల్లోకి, అధమం కొన్ని భారతీయ భాషల్లోకి అనువదించబడుతుందని ఆశించాడు.

కాలం గడిచేకొద్దీ బడుగు రచయిత ఎంత విపత్కర పరిస్థితుల్లో కథలు, కాకరకాయలు రాయాలో అర్థం కాసాగింది.

ఎవరో ప్రోత్సహిస్తారని ఎదురు చూడటం, ఎవరో మెచ్చుకుంటారని ఎదురు చూడటం ఎండమావులని గ్రహించాడు.

ఒక రోజు అప్పుల బాధ తట్టుకోలేక అప్పారావు దగ్గర మండిపడ్డాడు సుబ్బారావు.

" అప్పిగా – నువ్విచ్చిన బోడి సలహా విని 'వెన్నెల్లో జాబిల్లి' ప్రచురించాను. పీకలోతు అప్పుల్లో కూరుకుపోయాను. దీనికంతా కారణం నువ్వే !"

అప్పారావు చిద్విలాసంగా నవ్వాడు. జాలిగా చూశాడు.

" భలేవాడివిరా సుబ్రావ్ !ఫ్రెండ్సు బోలెడు సలహాలిస్తూ ఉంటారు. దాంట్లో చాలామటుకు బోడి సలహాలు కూడా ఉంటాయి. కానీ నువ్వు వాటిని అమలు పరిచావంటే అర్థం, అది నీకు నచ్చిందనేగా. నచ్చింది ఒక్క సలహా పాటిస్తావా? అయినా నువ్వింత అసమర్థుడివి, చవటవి అని నేను ఊహించలేక పోయానురా. మార్కెటింగ్‌లో నీకు నాలెడ్జి నాస్తి. ఆశలు మటుకు జాస్తీ !" దులపరించుకున్నాడు.

" ఈ చేతి చమురు భాగోతం నాకేనా?" బాధగా అన్నాడు.

" అరే ! నిరుత్సాహపడితే జీవితంలో నువ్వేం సాధించలేవు, వెయిట్ ఫర్ సం టైమ్! బంగారు భవిష్యత్తు ముందుంది. అబ్రహాం లింకన్ పదిహేనుసార్లు ఓడిపోయానని నిరుత్సాహపడి ఎన్నికల్లోంచి తప్పుకుంటే–అమెరికా ప్రెసిడెంటుగా చరిత్ర తిరగరాయగలిగే వాడా చెప్పు? టైం బాబూ టైం–దేనికైనా టైం రావాలి!" ఓదార్చాడు అప్పారావు. సుబ్బారావు శూన్యంలోకి చూశాడు.

" అయినా నువ్వు మటుకు ఏం చేస్తావులే ! ఈ టీవీలు, కేబుల్ టీవీలు వచ్చి పాఠకుల్లో పఠనాశక్తి తగ్గించేశాయి. రిమోట్ చేతితో పట్టుకుని ఛానెల్సు మారుస్తూ ఊహాలోకాల్లోకి వెళ్లిపోయే మానవులకు పుస్తకాలతో పనేంటి! బుజ్జి మొదలు బామ్మ దాకా టీవీకి అతుక్కుపోతున్న కాలంలో పుస్తకాలు, పత్రికలు ఎవరు కొంటారు?" అతని అపజయానికి ఇంకో కారణం చూపించాడు అప్పారావు.

" ఔరా ! కాల మహిమ!" అంటూ వాపోయాడు సుబ్బారావు.

చేదు వాస్తవాలతో రాజీ పడుతున్న తరుణంలో అతనికి ట్రైనింగ్ ప్రోగ్రాం వచ్చింది. ఓ నాలుగు రోజులు ముంబాయికి.

ఓ వారం సుందరి, బుజ్జి, చంటి ఒంటరిగా ఉంటారని అప్పుడప్పుడు వచ్చి చూసి పోతూ ఉండమని అప్పారావుకు, అతని భార్య వెంకమ్మకు చెప్పి వెళ్లాడు. తను తరచుగా వస్తానని వెంకమ్మ ధైర్యం చెప్పింది.

నాలుగు రోజులు ట్రైనింగ్ ముగించుకుని ఓ వారం తర్వాత ఓ అర్థరాత్రికి ఇల్లు చేరుకున్నాడు. ఇల్లు తాళం వేసి ఉంది. తన దగ్గర ఎప్పుడూ ఒక కీ సెట్ ఉంటుంది. కాబట్టి తేలిగ్గానే తాళం తీసి లోపలికి వెళ్లాడు, సుందరి ఎక్కడికి పోయిందబ్బా అనుకుంటూ! ఎదురుగా రెపరెపలాడ్తూ ఓ ఉత్తరం కనిపించింది.

" రచయిత సుబ్బారావుకి,

మీ సుందరి వ్రాయు విన్నపము.

నన్ను నా బిడ్డలను నిలువునా అన్యాయం చేస్తున్నారని నాకీ రోజే తెల్సింది. ఇన్నాళ్ళు నన్ను అజ్ఞానంలో ముంచినందుకు బాధపడుతున్నాను. మీ 'వెన్నెల్లో జాబిల్లి' స్నేహితులంతా

కల్సి ప్రింటు వేయించారని నాకు అబద్ధం చెప్పారు. కానీ నా కివ్వాళే తెల్సింది. దాని మూలంగా మీకు లక్ష రూపాయలపైన అప్పు అయిందని, దాని వడ్డీ కట్టలేక నిండా మునిగిపోతున్నారని.

మిమ్మల్ని నమ్మి నేను మా వాళ్లందర్నీ వదిలిపెట్టి వచ్చాను. మీ సుఖమే నా సుఖం అని నమ్మాను. నా పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంచాను. పిల్లలు పెద్ద వాళ్లవుతున్నారు. కానీ మీరేం బాధ్యతలు పట్టించుకోకుండా ఇంటి పనంతా నా నెత్తిన వేసి హాయిగా రాసుకుంటూ కూర్చుంటారు. పోనీలే అనుకుంటే చివరికి మీ పిచ్చి లక్షలు అప్పు చేసి పీకలోతు కష్టాల్లో మునిగే లాగా చేసింది.

రచయితంటే 'పశువుకు ఎక్కువ - మనిషికి తక్కువ' అని, 'ఒక అర్థం గాని వ్యర్థమైన జీవి' అని నాకిప్పుడే ఆలస్యంగా అర్థమవుతోంది. కవి అన్నవాడు ఊహల్లోనే జీవిస్తాడు గానీ,వాస్తవంలో బతకడం చేతకాని వాడని మిమ్మల్ని చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది. మీ పుస్తకాల వ్యామోహంలో పడి మన సంసారం నవ్వుల పాలు చేశారు. మీ స్నేహితులు, సహోద్యోగులంతా ఇల్లూ వాకిళ్లు కట్టుకుని ఆనందంతో కాపురాలు చేసుకుంటూ ఉంటే మీరు కలం పట్టుకుని గుండెల్లో గునపాలు గుచ్చుతున్నారు. బాధ్యతలు పట్టని తండ్రి చేతుల్లో పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుందోనని నాకు భయం పట్టుకుంది. మా వాళ్ళందరిలో నవ్వుల పాలవుతున్నాను.

ఇంక ఈ కష్టాల కాపురం నేను చెయ్యలేను. తేల్చుకోండి, నేను, నా పిల్లలు కావాలంటే ఇక మీదట ఇలాంటి పిచ్చి వేషాలు వెయ్యనని హామీ ఇవ్వండి. భవిష్యత్తులో ఇలా పిచ్చి రాతలు రాయనని - పుస్తకాలు అచ్చు వేసే పొరపాటు చేయనని - సంసారం, పిల్లల పట్ల బాధ్యత తెలుసుకుని ప్రవర్తిస్తానని నాకు బాండు పేపరు మీద రాసివ్వండి. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానంటేనే నేను మళ్ళీ మీ గడప తొక్కుతాను.

లేదా నా బతుకు నేను బతకగల చదువు మా వాళ్ళు నాకు చదివించారు. మా వాళ్లకు నేనేం బరువుకాను. నా పిల్లలు నాకు బరువు కారు.

ఆ రాతలు, ఆ పుస్తకాలే మీ ప్రపంచం అనుకుంటే సుందరితో మీకు ఇక మీదట పని లేదు. మీ ఇష్టం వచ్చినట్టు ఊరేగండి. మీ అంత తెలివిపరురాలిని కాదు కాబట్టి నా కొచ్చిన రాత నేరాశాను. నారాత ఎలా ఉంటే అలా అవుతుంది. సెలవు. మీ సుందరి".

దాదాపు డైవోర్సు నోటీసు లాంటి ఆ ఉత్తరం చదివి కుప్పకూలిపోయాడు సుబ్బారావు. 'మహాత్ముల్ని ఈ లోకం ఏనాడు అర్థం చేసుకుంది కనుక?' అని విచారించాడు. కింకర్తవ్య మూఢుడై ఖిన్నుడయ్యాడు సుబ్బారావు.

- విపుల జనవరి 2007


రండి..రండి..మీతో కూడా
ఇంకో రౌండ్ వేస్తాలే!!
ఏవియమ్.
XXX RUM



రాష్ట్ర విభజన గురించి, ప్రతి పౌరుడితో విడివిడిగా
చర్చలు జరిపి నిర్ణయిస్తాం..ఓకే!
సరేనా!!
AVM



ఇంటి పన్నులు పెంచకండీ! ఈ పేటలో
సగం ఇళ్ళన్నీ మనవేగా!! ...
మేయర్
ఇంటి పన్ను పెంపు
AVM


నన్ను కిడ్నాపు చెయ్యి!...
లక్ష ఇస్తారు డాడీ!...
నీకు సగం!
నాకు సగం!
-AVM


"నూరేళ్ళు ఆరోగ్యంగా జీవించడం ఎలా?"... ఆ పుస్తకమేనా, మీరు వెతికేది?! నేనే తీసిదాచా! మా నాన్న ఎక్కడ చదువుతారోనని!
-AVM


అమ్మాజీ! నేను పెద్ద చదువులు చదివి విదేశాలు వెళ్తా! మీరూ నాతోనే వుందురు గానీ!... అక్కడ నా పిల్లలకూ మీ సేవలు అందాలి కదా!!
ఏవీఎమ్.


మీ పార్టీ ఎన్నికలలో గెలవాలని డబ్బెందుకు వృథా చేస్తారూ! మీరెళ్ళి ఎగస్పార్టీలో చేరండి! ఆపార్టీ సహజంగా ఓడిపోతుంది
మువ్వా.. నీ ఫ్రెండ్స్ ఓట్లన్నీ నాకే పడేట్లుగా చూడరా!!
నేను చిన్నప్పటినుంచి చిరు అభిమానిని చిరుకే ఓటేస్తాం!!
నా ఎగస్పార్టీని గెలిపించు!!
ఈ గ్రామప్రజలంతా... నువ్వు చెబితే.... నేను వినాలా!... అనే రకం...
ఎన్నికలు అయ్యేదాకా మనదగ్గర.. నీతి, న్యాయం, ధర్మం... వుంటే నయం!!
ఎంత ఖర్చు అయినా ఫర్వాలేదు! వెంటనే తీసుకురా!! వుంచుకుందాం!
-AVM


మనం ఉత్తుత్తి గ్రామాల్లో, ఉత్తుత్తి ఇళ్ళు కట్టించామని... ప్రజలంతా మనకి... ఉత్తుత్తి ఓట్లు వేశారు సార్!!
ఓటమి
పార్టీ ఓటమి
పైసా ఖర్చు లేకుండా జనాన్ని రప్పించాం! సారు మీటింగుకి వచ్చిన వారందరికీ.. పార్టీ టిక్కెట్ ఇస్తాం.. అని చెప్పామంతే!!
వెళ్ళి, ఈ పార్టీకే ఓటేసి రండి!!
మా పార్టీలో.. మీ పార్టీలో చేరండంటూ.. ఎవ్వరూ రావట్లేదా!.. మాది 'ఐరన్‌లెగ్' అని అందరికీ తెలిసిందన్నమాట!